ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
ఆదివారం | 27 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 5



అర్హత కలిగిన నిరుపేద కుటుంబాలకు
## ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి
జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

4

# నత్త నడకన సాగుతున్న ఐకెపి కొనుగోలు కేంద్రాలు



ధాన్యం ఆరింది కొనుగోలులో జాప్యం
హమాలి కొరత వల్లనే కాస్త ఆలస్యం అవుతుందని ఐకెపి
రైతులు సంఘటితమై హమలి చేస్తున్న వైనం
మండల ఏపిఎం దృష్టికి వెళ్లిన సమస్య?
మా చేతిలో ఏమీ లేదు సమస్య కారణం హమాలీ ల కొరత
మమ్మల్ని ఏం చేయమంటారు ధాన్యం ఆరింది కాంటలు ఆగాయి
పక్షం రోజుల ముందు ప్రారంభించిన
కాంట 20 నంబర్ సీరియల్ దాటలేని వైనం
వాతావరణ దృశ్య అయోమయంలో రైతాంగం
ఇలా నత్త నడకన సాగితే ఖరీఫ్ వచ్చే అవకాశం పక్కా

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 26.** రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి బీరప్ప వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కొనుగోలు కేంద్రం నత్తనడకన సాగుతోందని రైతులు వాపోతున్నారు. కోతలు ముగిశాయి ధాన్యం ఆరబెట్టడం జరిగింది. కొనుగోలు కోసం ఎదురుచూస్తున్న రైతాంగం. ఈ జాప్యానికి కారణం ఎందుకు? ఐ కే పి సిబ్బందిని అడగగా హమాలీల కొరతవలన జాప్యం జరుగుతోంది. మేమేం చేయలేం మమ్మల్ని ఏం చేయమంటారు. ఎండలు ఎక్కువగా ఉన్నాయి. పని సరిగా జరగడం లేదు అన్ని ఏర్పాట్లు చేసాం హమాలీలు లేరు ఉన్న ఒక్క హమాలి బ్యాచ్ వాళ్ళ పని వాళ్ళు చేస్తున్నారు. ప్రారంభమై ..మిగతా 2లో

# భక్తులకు సేవ చేసేందుకే మా ప్రయత్నం

శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ అభివృద్ధి కమిటీ ఏర్పాటు.. భక్తులు సహకరించాలి
శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షురాలు పద్మశ్రీ

కామారెడ్డి టౌన్ ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి న్యూస్: శ్రీ లక్ష్మీ గణపతి ఆలయానికి వచ్చే భక్తులకు సేవ చేయడమే తమ లక్ష్యమని లక్ష్మీ గణపతి ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షురాలు పద్మశ్రీ అన్నారు శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజన్న గారి సత్యం సతీమణి లక్ష్మి మాట్లాడుతూ కామారెడ్డి కొత్త బస్టాండ్ ముందుగల శ్రీ లక్ష్మీ గణపతి ఆలయాన్ని నా భర్త రాజన్న గారీ సత్యనారాయణ హెూటల్ సత్యం 30 సంవత్సరాల క్రితం వరంగల్ రామప్ప ప్రాంతం



నుండి లక్ష్మీ గణపతి సమేత విగ్రహాన్ని తీసుకువచ్చి కామారెడ్డి కొత్త బస్టాండ్ ..మిగతా 2లో



పాఠశాలలకు అందుబాటులో
# యూనిఫాం క్లాత్
ఎంఈఓ ఆనంద్ రావు

**రామారెడ్డి ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలకు సరిపడ విద్యార్థులకు యూనిఫామ్ కు సంబంధించిన బట్టలు అందుబాటులో ఉన్నాయని వాటిని ఎస్ హెచ్ జి వారి ద్వారా యూనిఫామ్ లను టీచింగ్ చేయించి. ఈ యూనిఫాం క్లాత్ ను స్కూల్ హెడ్మాస్టర్ సమక్షంలో సంబంధిత టైలర్ కి క్లాత్ నీ అప్పగించగలరని ఎంఇఓ ఆనంద్ రావు తెల్పడం జరిగింది. కార్యక్రమంలో సిఆర్పి లు మహమూద్ , సురేఖ, మెసెంజర్ మౌనిక పాల్గొన్నారు.



## ఆపరేషన్ నిమిత్తమై సకాలంలో మహిళకు రక్తం అందజేత

### ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు

**కామారెడ్డి టౌన్ ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి న్యూస్:** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో జ్యోతి కి ఆపరేషన్ నిమిత్తమై ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో దోమకొండ మండల కేంద్రానికి చెందిన ఇంజీరింగ్ విద్యార్థి దీకొండ రోహిత్ అశ్వత్ మానవతా దృక్పథంతో స్పందించి వెంటనే సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణదాతగా నిలిచారని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారుయువత రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడాలని ఆపదలో ఉన్నవారికి రక్తాన్ని అందజేసి ప్రాణదాతలు కావాలని విజ్ఞప్తి చేశారు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలనుకున్నవారు వారు యొక్క వివరాలను ఈ నెంబర్ కు 9492874006 వివరాలను తెలియజేయగలరు.

## రాజీవ్ యువవికాసం దరఖాస్తులు ఎంపీడీఓ కార్యాలయంలో సమర్పించాలి

### చుక్కాపూర్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ గుణవతి నరేష్

**మాచారెడ్డి,ఏప్రిల్28(ప్రజాజ్యోతి):** చుక్కాపూర్ గ్రామం మాచరెడ్డి మండలంలోని ఆయా గ్రామాల్లోని లబ్ధిదారులు రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్నవారి యొక్క దరఖాస్తు ఫారాలను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇప్పటివరకు ఇవ్వని వారు వారి యొక్క దరఖాస్తు ఫారాలను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని పంచాయతీసెక్రెటరీ గుణవతి నరేష్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా మండలంలో మొత్తం 1381 దరఖాస్తులు రాగ ఇప్పటివరకు 650మంది దరఖాస్తుదారులు మాత్రమే ఎంపీడీఓ కార్యాలయంలో సమర్పించారని,మిగతా వారు కూడా సోమవారం వరకు ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలని ఆయన కోరారు.

## నేడు ఛలో ఎల్కతుర్తి

### బిఆర్ఎస్ రజతోత్సవ సభ ను విజయవంతం చేయాలి
### రెంజల్ బీఆర్ఎస్ మండల నాయకులు ఏకార్ పాషా



బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు వరంగల్లో నిర్వహిస్తున్న రజతోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ ఆదేశానుసారం. రెంజల్ మండల కేంద్రంలో శనివారం సమావేశం నిర్వహించారు. పార్టీ నాయకులు కార్యకర్తలను తరలించాలని ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగిదన్నారు.నేడు ఉదయం 9:00 గంటలలోపు ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి ప్రతి కార్యకర్త బస్సుల్లోనే సభకు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నత్త నడకన సాగుతున్న ఐకెపి కొనుగోలు కేంద్రాలు

**మొదటి పేజీ తరువాయి...**

పక్షం రోజులైనా సీరియల్ నెంబర్ 20 కూడా దాటలేదు. సుమారు 200 వరి ధాన్యం కుప్పలు ఎండబెట్టి ఆరబెట్టి కుప్పలు చేసి పాలిథిన్ బార్దన్ కప్పేసిన వైనం. కంటలు ఎప్పుడు అవుతాయి అని ఎదురుచూస్తున్న రైతులు.

### కొందరు రైతులు సంఘటితమై..!

వారికి వారే మూకుమ్మడిగా కొందరు రైతులు ఏకమై వారి యొక్క వరి ధాన్యం కుప్పలను వాళ్లే కాంట చేసుకుంటున్న వైనం. ఈ విషయంపై సెంటర్ కు సంబంధించిన వారిని వివరణ కోరగా మీరు కూడా వారిలాగే రైతులందరూ ఏకమై మీయొక్క వరి ధాన్యాన్ని మీరే కాంటా చేసుకోండి. అందుకు మేము సహకరిస్తాం. కానీ హమాలీలను తేవడం మా వల్ల కావడం లేదు హమాలీల కొరత చాలా తీవ్రంగా ఉందని తేల్చి చెప్పేసారు.

### మండల ఏపీఎం సందర్శించి..?

రైతుల సమస్యలను తీర్చడానికి ఏపిఎం దృష్టికి వెళ్లగా సెంటర్ ను విజిట్ చేసి ధాన్యం కుప్పలను చూసి ధాన్యమంతా ఆరింది. కొనుగోలు జాప్యం జరుగుతోంది వాస్తవమే రైతులు అధైర్య పడవద్దు కచ్చితంగా ప్రతి గింజను కొనుగోలు చేస్తాం. ఎవరు కూడా భయపడాల్సిన అవసరం లేదు ఐకెపి ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేస్తోంది. రైతులు ఇందుకు సహకరించాలి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఐకెపి సెంటర్ లను బలోపేతం చేసేందుకు జిల్లా కలెక్టర్ లు సహకార సంఘాల నుండి కాకుండా, ఐకెపి సిబ్బంది ద్వారా వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కలెక్టర్ ఆదేశించడం ద్వారా ఐకెపి సిబ్బంది కొనుగోలు చేయడం వలన సంఘాలు బలోపేతం అవుతాయని మంచి దృక్పథంతో కేంద్రాలను ప్రారంభించారు.

### రైతులలో ఆందోళన..!

ఆరుగాలం కష్టం చేసి పండించిన పంటకు ఇటీవలే వాతావరణ దృశ్య నల్లితేగులు , సూడి దోమ, మెడ



విరుపు లాంటి వరిని చుట్టూ ముట్టాయి. అయినా రైతాంగం రోగాలను తట్టుకొని పండించిన పంటను కొనుగోలు కేంద్రాన్ని తీసుకొచ్చారు. తదుపరి కొనుగోలు కేంద్రంలో 17% తేమ శాతం వచ్చేవరకు ఆరబెట్టి పాలిథిన్ కవర్ తో కప్పి పెట్టేసుకున్నారు. తదుపరి కాస్త మైచర్ విషయానికి వస్తే ప్రస్తుతం 10 శాతం మాత్రమే మైచర్ రావడం వలన రైతులు లాస్ అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ప్రత్యామ్నాయ మార్గాలను వెతకండి..!

తీసుకొచ్చిన వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి ధాన్యాన్ని మిల్లుకు పంపడం కొనుగోలు కేంద్రం సెంటర్ యొక్క బాధ్యత, అయితే హమాలీల కొరత వలన జాప్యం జరగడంతో నత్త నడకన సాగుతున్న వైనం. ఇలా సాగితే వరి ధాన్యం వద్ద రాత్రంతా నిద్రపోవాల్సి వస్తుంది. దీనికి కారణం దొంగల భయం అని అంటున్నారు. అంతేగాక ఈ జాప్యం ఇలాగే కొనసాగితే ఈ ఎండాకాలం పోయి మళ్లీ వర్షాకాలం వచ్చే అవకాశం లేకపోలేదు అదేవిధంగా ఈ జాప్యం వలన స్కూల్ పిల్లలకి సెలవులు ఇచ్చి కూడా లాభం లేకుండా పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యాన్ని త్వరగా అమ్ముకొనీ వేసవి సెలవులలో పిల్లలతో కాస్త సరదాగా విహారయాత్రలకు వెళ్దాం అనుకున్నా తల్లిదండ్రులకు మాత్రం తిప్పలు తప్పడం లేదు..?

### పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తారా లేదా..?

ఐకెపి సిబ్బంది స్పందించి హమాలీల కొరతను తీర్చి యధావిధిగా కొనుగోలును త్వరితగతిన పూర్తి చేసి ఎప్పటికప్పుడు ధాన్యాన్ని మిల్లులకు పంపే దిశగా దృష్టి సాధించాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాతావరణం దృశ్య ఎండబెట్టిన ధాన్యం కూడా తడిసి ముద్ద అయ్యే అవకాశం కూడా ఉందని అట్టి దాన్యం వలన రైతులు దివాలు తీసే పరిస్థితి వస్తుందని ముందుచూపుతో ఈ యొక్క జాప్యానికి ప్రత్యామ్నాయం వెతకాల్సిందిగా రైతుల పక్షం కోరుతోంది.



### కొనుగోలు సెంటర్ లో రాత్రి విద్యుత్ సరిగ్గా లేకపోవడం..?

కొనుగోలు సెంటర్ లో విద్యుత్తు పూర్తిస్థాయిలో బల్బులు వెలిగించడం లేదు ఎందుకో మరి, పెరుకు పెట్టారు చిన్న బల్బులు, అవి అక్కడే వెలుగుతున్నాయి తప్ప దూరం వెలుగు రావడం లేక దొంగల భయంతో బెంబేలవుతున్న రైతులు, నానా అవస్థలు పడుతున్నారు. ధాన్యం కుప్పల వద్ద పురుగు పుట్ర లాంటివి ఏవైనా దరిదాపులకు వస్తాయని రైతులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ విషయాన్ని కూడా పరిగణంలో తీసుకొని విద్యుత్తు వెళుతురును పూర్తిస్థాయిలో అమర్చవలసిందిగా ఐకేపీసీ సిబ్బందిని కోరుతున్నారు. ఏది ఏమైనా అప్పటికి పూర్తిగా ఐకెపి సిబ్బంది బాధ్యత వహించి తమ వంతు బాధ్యతగా ప్రభుత్వం అప్పగించిన ఈ యొక్క కొనుగోలులో ఇబ్బంది లేకుండా త్వరగా ధాన్యాన్ని తరలించే దిశగా ఆలోచించాలని రైతులు కోరుతున్నారు.

## రాజీవ్ యువవికాసం దరఖాస్తులు ఎంపీడీఓ కార్యాలయంలో సమర్పించాలి

### ఎంపీడీఓ ప్రభాకర్ చారీ



**నాగిరెడ్డిపేట్, ఏప్రిల్26(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని ఆయా గ్రామాల్లోని లబ్ధిదారులు రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్నవారి యొక్క దరఖాస్తు ఫారాలను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇప్పటివరకు ఇవ్వని వారు వారి యొక్క దరఖాస్తు ఫారాలను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని ఎంపీడీఓ ప్రభాకర్ చారీ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా మండలంలో మొత్తం 1381 దరఖాస్తులు రాగ ఇప్పటివరకు 969 మంది దరఖాస్తుదారులు మాత్రమే ఎంపీడీఓ కార్యాలయంలో సమర్పించారని,మిగతా వారు కూడా సోమవారం వరకు ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలని ఆయన కోరారు.

## భక్తులకు సేవ చేసేందుకే మా ప్రయత్నం

**మొదటి పేజీ తరువాయి...**

వద్ద గల హొటల్ మధ్యలో ప్రతిష్టించడం జరిగిందని అప్పటినుండి ఇప్పటివరకు ఎన్నో వ్యాయా ప్రయోసాలకు ఓర్చి ఆలయాన్ని అభివృద్ధి చేస్తూ ఇంతవరకు తీసుకువచ్చామన్నారు నా భర్త హొటల్ సత్యం ఉన్న సమయంలో మొదటగా ఆయననే పూజలు నిర్వహించేవారు ఆ తర్వాత రోడ్డు వెడల్పులో హొటల్ వెనకకు వెళ్లడంతో గుడి ముందురావడం జరిగింది దీంతో గుడి చుట్టూ ప్రహరీ గోడ లేక గుడి వద్ద అపరిశుభ్రత ఏర్పడడంతో నా భర్త మనోవేదనకు గురై వెంటనే తన సొంత డబ్బులతో కుటుంబ సభ్యులందరం కలిసి గుడిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు గుడి నిర్మాణ సమయంలో భక్తులు సహాయ సహకారాలు చేశారు వారి సహాయాన్ని మేము ఎప్పటికీ మర్చిపోమన్నారు అప్పటినుండి ఇప్పటివరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గుడిలో పూజలు నిర్వహించడం జరుగుతుందని భక్తులు సైతం సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు ఈ మధ్యకాలంలో కొందరు గుడి పై అసత్య ఆరోపణలు చేస్తూ ప్రచారం చేయడంతో ప్రస్తుతం గుడికి ఒక కమిటీని ఏర్పాటు చేసి ఆ కమిటీ ఆధ్వర్యంలో గుడి నిర్వహణ కొనసాగుతుందని భక్తులు ఎవరైనా గుడి అభివృద్ధి కోసం సహకరిస్తామంటే వారికి ఎల్లప్పుడూ స్వాగతం పలుకుతామన్నారు నా భర్త ఆశయాన్ని కొనసాగించడం కోసమే ఈ మా ప్రయత్నం అని ఆమె పేర్కొన్నారు



## నేడు ఆదర్శ పాఠశాలలో ప్రవేశ పరీక్ష

**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్26(ప్రజాజ్యోతి):** ఆదర్శ పాఠశాలల్లో ఆరో తరగతి నుంచి పదో తరగతి ప్రవేశానికి అర్హత పరీక్ష ఆదివారం జరగనున్నది.ఇందుకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సిఎస్ రాంప్రసాద్ తెలిపారు.మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో జరిగే ప్రవేశ పరీక్షకు 220 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. ఉదయం 10 నుంచి 12 గంటలు వరకు ఆరో తరగతి ప్రవేశ పరీక్ష,మధ్యాహ్నం 2.00 నుండి 4.00 వరకు ఏడో తరగతి నుంచి పదోతరగతి ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు.అభ్యర్థులు షెడ్యూల్ చేసిన సమయానికి కనీసం 45 నిమిషాల ముందు పరీక్షా కేంద్రంలో రిపోర్ట్ చేయాలని ,హాల్ టికెట్,పరీక్ష ప్యాడ్,బాల్ పెన్నులు మరియు వాటర్ బాటిల్ తప్ప మరే ఇతర సామగ్రిని ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించరని సూచించారు.



## నేడు చలో ఎల్కతుర్తి

**రుద్రూర్ (ప్రజాజ్యోతి):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పిడికెడు మందితో కేసీఆర్ నాయకత్వాన పురుడు పోసుకున్న టిఆర్ఎస్ పార్టీ నికార్సైన నిస్వార్థ కార్యకర్తల మూలంగా ఎంతో ఎత్తుకు ఎదిగిందని. నేడు 25 ఏళ్లు పూర్తి చేసుకోవడం చాలా గర్వంగా ఉందని బిఆర్ఎస్ పార్టీ రుద్రూర్ మండల నాయకులు అన్నారు. ఆదివారం వరంగల్ లో జరగబోయే బిఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభకు ఉద్యమ స్ఫూర్తితో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని మండల పార్టీ ఇంచార్జి గాండ్ల మధు పిలుపునిచ్చారు. మండలంలోని అంబం (ఆర్), చిక్కడపల్లి, సులేమాన్ నగర్ గ్రామాలలో రజతోత్సవ సభకు సంబంధించిన పోస్టర్లను శనివారం ఆవిష్కరించారు. మధు మాట్లాడుతూ ఆదివారం ఉదయం ఎనిమిది గంటలలోపు అన్ని గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ జెండాలు ఆవిష్కరించి రుద్రూర్ కు చేరుకోవాలన్నారు. అనంతరం రుద్రూర్ లో పార్టీ జెండాను ఆవిష్కరించిన తర్వాత 30 బస్సులు, 20 తుఫానులలో వరంగల్ కు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు రజతోత్సవ సభకు బయలుదేరుతామని తెలిపారు.

## ఈనెల 29న భూ భారతి చట్టం అవగాహన సదస్సు

**కాంగ్రెస్ పార్టీ మండలధ్యక్షుడు మోబిన్ ఖాన్**



**రెంజల్, ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి):** ఈనెల 29వ తేదీ అనగా మంగళవారం రోజున నవీపేట్ మండలం లో గల రఘుపతి రెడ్డి ఫంక్షన్ హాల్ లో భూభారతి చట్టం అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రెంజల్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెంజల్ మరియు నవీపేట్ మండలాలకు కలిపి భూభారతి చట్టం అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధ్యక్షత వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రెండు మండల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన తెలియజేసారు.

# వక్ఫ్ సవరణ చట్టంతో పేద ముస్లింలకు మేలు



**ఎల్లారెడ్డి ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి )** బిజెపి కేంద్రంలో తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు పేద ముస్లింల అభివృద్ధి కోసమేనాని బిజెపి నాయకులు తెలిపారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ దేశంలో రైల్వే భూ ములు వందల వేల ఎకరాల భూమి వక్ఫ్ చేతిలో ఉందని 77 వేల ఎకరాల తెలంగాణలో ఉన్నాయన్నారు. తమిళనాడు రాష్ట్రంలో తిరువలపల్లి అనే ఊరు మొత్తం అక్రమనంలో ఉందని భూమిల నుండి భారతదేశం మొత్తం కేవలం 160 కోట్ల ఆదాయాన్ని మాత్రమే ఉత్సవాలు చూపిస్తున్నారని పేర్కొన్నారు. పార్లమెంట్లో ఈ వక్ఫ్ సవరణ అనంతరం 12 వేల కోట్ల ఆదాయాన్ని భారత ప్రభుత్వం ఈదేశంలో ఉన్నటువంటి పేద ముస్లింల అభివృద్ధి కోసం వినియోగిస్తామని చెప్పి, ఈ మాట ఇవ్వడం జరిగింది, వక్ఫ్ భూములు కేవలం ముస్లిం అగ్ర నాయకుల చేతుల్లో మాత్రమే ఉన్నాయని పేర్కొన్నారు. ఈ భూముల ప్రభుత్వం పరం చేస్తూ వక్ఫ్ ఆస్తుల నుండి వచ్చిన ఆదాయాన్ని దేశ అభివృద్ధి కోసం పేద ముస్లింలు అభివృద్ధి కోసం వినియోగిస్తారని పేద ముస్లింలు గురించి ఆధైర్య పడవద్దు అని పలు రాష్ట్రాల్లో బిల్లు గురించి తెలిసినటువంటి ముస్లింలందరూ మోడీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ వక్ఫ్ భూముల నుండి లాభపడి వారు మాత్రమే పనికట్టుకుని ఇలాంటి దుష్ప్రచారాలు చేస్తున్నారు పేద ముస్లిం ప్రజలు ఇది గమనించగలరు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ మర్రి బాలకిషన్ ,బిజెపి మండల అధ్యక్షులు నర్సింలు, బిజెపి పట్టణ అధ్యక్షులు రాజేష్,మండల ప్రధాన కార్యదర్శి నరేష్ పికె, బీజేవైఎమ్ పట్టణ అధ్యక్షులు శంకర్, బిజెపి నాయకులు ప్యాలల రాములు, శివ, గజనంద్, పండరి తదితరులు పాల్గొన్నారు.



## భారతీయులపై కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడికి నిరసన

**రామారెడ్డి ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి)** కాశ్మీర్ పహల్ గమ లో జరిగినటువంటి ఉగ్రదాడికి వ్యతిరేకంగా శనివారం రామారెడ్డి మండల్ ఉప్పల్ వాయి గ్రామంలో అంబేద్కర్ చౌరస్తా దగ్గర కొవ్వొత్తుల తో పది నిమిషాలు మౌనం పాటించి. అన్ని పార్టీల కార్యకర్తలు కలిసి గ్రామా ప్రధాని కూడలీ వద్ద ర్యాలీ నిర్వహించడం జరిగింది. పాకిస్తాన్ డౌన్ డౌన్, హిందుస్థాన్ జిందాబాద్, జిందాబాద్ జిందాబాద్, అంటూ నినాదాలు చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో గ్రామస్తులు ప్రజలు తదితరులు యువతులు యువకులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్26(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని గోపాల్ పెట్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-06 బ్యాచ్‌కి చెందిన పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి గత స్మృతులను,జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.ఒకరునొకరు ఆలింగనం చేసుకుని,ఆప్యాయంగా పలకరించుకున్నారు.తమ స్థితిగతులను ఒకరితో ఒకరు పంచుకున్నారు పదో తరగతి పాసై 20 సంవత్సరాలు గడవడంతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకుని,ఇలా కలుసుకోవడం వల్ల స్నేహాలు బలపడతాయని వారు తెలిపారు. అనంతరం పూర్వ విద్యార్థులు తమకు విద్యను బోధించిన నాటి ఉపాధ్యాయులు రాంమూర్తి ,గోవర్ధన్, మాణిక్యం,పద్మావతి లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు భైరవ ప్రసాద్,ప్రశాంత్, ప్రవీణ్ గౌడ్, కిష్టయ్య, గోపాల్, ప్రేమ్ కుమార్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ కార్యకర్తను పార్టీ నుండి సస్పెండ్

**రామారెడ్డి ఏప్రిల్ 26( ప్రజా జ్యోతి)** శాసనసభ్యులు మదన్మోహన్, ఆదేశాల మేరకు అదేవిధంగా కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు అండ్ సి.డి.సి చైర్మన్ ఇర్షాద్,ఆదేశాల మేరకు, రామారెడ్డి మండలంలో ఇసన్నపల్లి గ్రామానికి చెందిన కందూరి పెద్ద లింబయ్య (లింబాద్రి) ను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగింది. అలాగే కాంగ్రెస్ పార్టీ కి వ్యతిరేకంగా కార్యక్రమాలు మరియు ప్రజలకు నష్టం చేసే కార్యక్రమాలు ఏదైనా చేసినట్టు తెలిసిన పిదప స్థానిక ఎమ్మెల్యే అనుమతితో వెంటనే పార్టీ నుంచి తొలగించడం జరిగింది. కార్యక్రమానికి మండల అధ్యక్షులు లక్ష్మా గౌడ్, మరియు కోఆర్డినేటర్ సామల శిలాసాగర్,మండల మైనార్టీ అధ్యక్షులు షేక్ ఇర్ఫాన్, అదేవిధంగా రామారెడ్డి మండల టౌన్ ప్రెసిడెంట్ బి పెట్ రంజిత్,సెక్రెటరీ జేసీబీ శేఖర్, ల్యేగల ప్రసాద్, సీనియర్ నాయకులు శ్రీశైలం, భాస్కర్, షేక్ హెూలీ, లక్ష్మీనారాయణ, శైలేష్, కుమ్మరి గంగారం, లింగం, వెంకట్ రాజ్ తదితరులు, పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

కామారెడ్డి టౌన్ ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి న్యూస్: కామారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు పండ్ల రాజు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించు జరిగింది షబ్బీర్ అలీ ఆదేశాల మేర కు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని పట్టణ అధ్యక్షుడు పండరాజు యూత్ లీడర్ గొడుగు శ్రీకాంత్ బ్లాక్ కాంగ్రెస్ గోని శీను కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తహసీల్దార్

**ఎల్లారెడ్డి ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)** మండలంలోని లింగారెడ్డిపేట్, వెల్లుట్ల, వెలుట్లపేట, అన్నా సాగర్, అజామాబాద్ గ్రామాలలో సొసైటీ, ఐకెపి కొనుగోలు కేంద్రాలను శనివారం ఎల్లారెడ్డి తహసీల్దార్ ప్రేమ్ కుమార్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులు ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించారు. ధాన్యంలో తేమ శాతాన్ని వ్యవసాయ విస్తరణ అధికారితో కలిసి పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనలకు నాణ్యమైన ధాన్యాలు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. ఆయన వెంట సీఈఓలు, ఐకెపి సిబ్బంది ఉన్నారు.



## క్రెడా ఆధ్వర్యంలో అమరులకు నివాళి అర్పించిన క్రెడా బృందం

**కామారెడ్డి టౌన్ ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి న్యూస్:** కామారెడ్డి క్రెడా అసోసియేషన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి ఇలాంటి సంఘటన ఇకపై జరగకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఉగ్రవాదులను భూస్థాపితం చేసేంతవరకు కేంద్ర ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాలని దేశం కోసం మేము ముందు ఉంటామని క్రెడా అసోసియేషన్ సభ్యులు ప్రతిజ్ఞ చేశారు



## కామారెడ్డి మున్సిపల్ మెప్మా ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది

**కామారెడ్డి టౌన్ ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి న్యూస్:** కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం మెప్మా టీఎస్జీవోస్ ఆధ్వర్యంలో పెహల్గాం దాడిలో మృతి చెందిన అమరులకు నివాళులు అర్పిస్తూ నిజాంసాగర్ చౌరస్తా వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు



# ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్26(ప్రజాజ్యోతి):** జమ్మూ-కాశ్మీర్‌లో పహాల్గాం ప్రాంతంలో టూరిస్టులపై ఉగ్రవాదులు జరిపిన దాడికి నిరసనగా శనివారం మండల కేంద్రంలోని అంబెడ్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంచంద్ర రెడ్డి మాట్లాడుతూ దాడి చేసిన ముష్కర్లపై తగిన చర్యలు తీసుకోవాలని ,ప్రశాంతంగా ఉన్న కాశ్మీర్లో టూరిస్టులపై ఉగ్ర వాదులు విచక్షణారహితంగా దాడి చేసి కాల్పులు జరపడం అమానుషం అన్నారు. ఉగ్రవాద దాడిలో ప్రాణాలు కోల్పోయిన టూరిస్టులకు వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామన్నారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,క్రమశిక్షణ కమిటీ సభ్యులు నర్సింహా రెడ్డి ,మండల ఉపాధ్యక్షులు సుధాకర్,మండల మైనారిటీ అధ్యక్షులు ఇమాం,ఎల్లారెడ్డి నియోజక వర్గ యూత్ ఉపాధ్యక్షులు గులాం



హుస్సేన్,నాయకులు శివకుమార్,సాయాగౌడ్,షాహిద్ పాషా,సంతోష్ కుమార్,మధు,బాషుమియా,ఖలీమ్,గంపల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఉగ్రవాదుల దాడి అత్యంత హేయనీయం

**ఎల్లారెడ్డి ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)** జమ్ము కాశ్మీర్లో పర్యటకులపై ఉగ్రవాదుల దాడి అత్యంత హేయమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కాంతి పద్మారావు అన్నారు. శనివారం ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదులు ఎక్కడో దాక్కొని అమాయకులైన ప్రజల పైన తుపాకీ తోటలు ఎక్కుపెట్టడం నీతిమాలిన చర్య అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం దాడి చేసిన ఉగ్రవాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాజు, బాబు, సామేలు, గంగారం, చంటి, బాబు, దత్తు, నాగరాజు, సాయిబాబు,భూమేష్ తదితల పాల్గొన్నారు.



## బాధ్యత కుటుంబానికి పరామర్శ

**ఎల్లారెడ్డి ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మండలంలోని మల్లయ్య పల్లి గ్రామంలో కురుమ మహేందర్ అనే రైతుకు చెందిన 20 గొర్రెలకు కుక్క కాటుతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా వారి కుటుంబానికి పరామర్శించారు. జరిగిన ఘటనపై రైతును అడిగి తెలుసుకున్నారు. వెంటనే రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎల్లారెడ్డి వెటర్నరీ డాక్టర్ అర్చనకు సమాచారం అందించారు. ఈ ఘటనపై స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబానికి తన వంతు సహాయం కృషి చేస్తానని అన్నారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ ఎల్లన్న, వెంకటేష్ తదితరులు ఉన్నారు.





## గ్రామ బోరును గ్రామపంచాయతీకి అప్పగించాలి

### చిన్న మల్లారెడ్డి గ్రామస్తులు డిమాండ్ చేశారు

**కామారెడ్డి టౌన్ ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి న్యూస్:** కామారెడ్డి గ్రామపంచాయతీ స్థలంలో వేసిన బోరును గ్రామపంచాయతీకి అప్పగించాలని కోరుతూ శనివారం చిన్న మల్లారెడ్డి గ్రామస్తులం గ్రామ కార్యదర్శి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న మల్లారెడ్డి గ్రామపంచాయతీ స్థలం లో అదే గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ బాలచంద్రం బోరు వేయడం జరిగిందనీ దీనిపైన చర్యలు తీసుకొని ఆ బోర్ ను గ్రామపంచాయతీ పరిధిలోకి తీసుకోనీ ప్రజలకు నీరు అంతే విధంగా చూడాలని ఆ వినతిపత్రంలో గ్రామ కార్యదర్శి కోరడం జరిగిందన్నారు వినతిపత్రం ఇచ్చిన వారిలో చిన్న మల్లారెడ్డి గ్రామస్తులు పెరుక నాగరాజ్ పన్యాల లక్ష్మారెడ్డి బోలి గద్ద కృష్ణ గొంట్ల స్వామి కే నర్సింలు స్వామి తదితరులు పాల్గొన్నారు

## అర్హత కలిగిన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి 26.** శనివారం దోమకొండ మండల కేంద్రం లోని షేక్ అల్మా బేగం, భర్త - సద్దాం పాషా ఇంటిని కలెక్టర్ పరిశీలించారు. తాను, తన భర్త కూలీ పనిచేస్తూ ఇద్దరు పిల్లల కుటుంబాలతో నివసిస్తున్నామని, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలనీ కలెక్టర్ ను కోరారు. ప్రస్తుతం ఉన్న ప్లాస్టిక్ కవర్స్ లతో కప్పబడి ఉన్న ఇంటిలో గత 20 సంవత్సరాల నుండి నివసిస్తున్నామని, తన కున్న ఇంటి స్థలంలో ఇల్లు కట్టుకుంటానని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే 5 లక్షల రూపాయలతో పాటు ఇతర మార్గాల ద్వారా ఇల్లు నిర్మించుకుంటానని ఆమే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిని జ్యోతి ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శి, ఇతర సిబ్బంది ఉన్నారు.

# వడదెబ్బపై తీసుకోవాల్సిన పలు సూచనలు

### డాక్టర్ సురేష్‌తో ముఖాముఖి
### రామారెడ్డి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సురేష్ తో ప్రజా జ్యోతి రిపోర్టర్ రామ్మూర్తి ఇంటర్వ్యూ...!
### వడదెబ్బపై ప్రజా జ్యోతి ప్రత్యేక కథనం




**రామారెడ్డి, రామ్మూర్తి ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి)**

ప్రజా జ్యోతి రిపోర్టర్..!

సాధారణంగా ఎండ తీవ్రత బాగా ఉన్నందున ప్రజలు ఎలాంటి సూచనలు పాటించాలి. ఇలాంటి సమయంలో బయటకు వెళ్లాలి వారు తీసుకోవాల్సిన సూచనలు ఏమిటి.

వైద్యాధికారి సురేష్..!

వ్యక్తికి సరిపడా ద్రవాలు తీసుకోవాలి అంతేకాకుండా దాహం వేసిన వేయకపోయినా వీలైనప్పుడల్లా తగినంత నీరు త్రాగండి డి హైడ్రేషన్ కి మించి వ్యక్తి దిగాలు కాకుండా చూడాలి.



ప్రజా జ్యోతి రిపోర్టర్..!

ఎండాకాలంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి

డాక్టర్ సురేష్..!

వేసవిలో సన్నని వదులుగా లేత రంగులో ఉండే కాటన్ వస్త్రాలను ధరించడం మంచిది. తలకు వేడి తగలకుండా తలను కప్పుకునే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. అంతేగాక సూర్య కాంతి నేరుగా బహిర్యతమయ్యే సమయంలో గొడుగు లేదా టోపీ లేదా టవల్ మరియు ఇతర సాంప్రదాయ తలపాగాను ఉపయోగించాలి. ఎండలో బయటకు వెళ్లేటప్పుడు బూట్లు లేదా చెప్పులు ధరించాలి.

ప్రజా జ్యోతి రిపోర్టర్...!

ఎండ తీవ్రత పై ఎలా అప్రమత్తంగా ఉండాలి. ప్రజలకు ఏ విధంగా అవగాహన కల్పించాలి. వారు తక్షణమే ఎలాంటి సహాయాన్ని అందుకోగలరు.

డాక్టర్ సురేష్...!

ఎండల దృశ్య బయటకు వెళ్ళని పరిస్థితిలో విసుగు రాకుండా ఉండడానికి రేడియో లేదా టీవీ స్థానిక వాతావరణం లో ఉండే విధంగా సమయాన్ని కేటాయించాలి. అంతేగాక వాతావరణ సూచనలను ఎండ వేడిమిని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి. బాగా వెల్తురు, చల్లడిగాలి ఇలాంటి ప్రదేశాలలో ఉండాలి. ప్రత్యక్ష సూర్యకాంతి లేదా వేడిగాలులు పడకుండా చూసుకోవాలి. పగటిపూట కిటికీలు మరియు కంటైనర్లను మూసి ఉంచాలి. చల్లడిగాలి ఇంటి లోపలికి రావడానికి రాత్రిపూట తలుపులను తెరిచించాలి.

ప్రజా జ్యోతి రిపోర్టర్..!

ఎప్పుడు బయటకు వెళ్లే అవకాశం లేదు ఉంది. ఈ సమయంలో ఎలాంటి సూచనలు తీసుకోవాలి బయటకు వెళ్లేటప్పుడు ఎలాంటి వస్తువులను తీసుకెళ్లాలి?

డాక్టర్ సురేష్...!

మీ మీ కార్యకలాపాలను ప్రతిరోజు చల్లని సమయంలో ఉదయం లేదా సాయంత్రం వరకు పరిమితం చేసుకోవాలి. రోజులో చల్లబడే సమయంలో బహిరంగ కార్యకలాపాలను ప్లానింగ్ ప్రకారం పనులు చేసుకోవాలి. తొందరగా వడదెబ్బకు గురి అయ్యే అవకాశాలు ఉన్నవారు ఎవరైనా ఎప్పుడైనా అధిక వేడికి సంబంధిత ఆరోగ్యంతో బాధపడుతున్న కొంతమంది వ్యక్తులు ఎక్కువ ప్రమాదానికి గురి అయ్యే అవకాశాలు ఉంటాయి కాబట్టి వారి పట్ల శ్రద్ధ వహించాలి. చిన్నపిల్లలు గర్భిణీ స్త్రీలు ఆరు బయట పనిచేసే వ్యక్తులు మానసిక వ్యాధి ఉన్నవాళ్లు శారీరకంగా ఆరోగ్యంగా ఉన్న వ్యక్తులు గుండె జబ్బులు లేదా రక్తపోటు ఉన్నవారు చల్లటి వాతావరణం నుండి వేడి వాతావరణానికి వచ్చే వ్యక్తులు అలాంటి వ్యక్తులు వడగాల సమయంలో బయటకు సందర్శించినట్లయితే వారి శరీర వేడికి అలవాటు పడటానికి ఒక వారం సమయం పడుతుంది. దీనికోసం పుష్కలంగా నీరు త్రాగాలి వేడి వాతావరణానికి శారీరిక కార్యక్రమాలను క్రమంగా పెంచడం ద్వారా ఈ పరిస్థితులు అలవాటు చేసుకోవచ్చు.

ప్రజా జ్యోతి రిపోర్టర్..!

ఎండ తీవ్రత కు సంబంధించి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి చిన్నపిల్లలపై ప్రభావం ఏ విధంగా ఉంటుంది తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏంటి..!

డాక్టర్ సురేష్...!

ఒంటరిగా నివసించే విధులు లేదా అనారోగ్యంతో ఉన్న వ్యక్తులను ప్రతిరోజు పర్యవేక్షించాలి. మరియు వారి ఆరోగ్యాన్ని పర్యవేక్షించాలి ఇంటిని చల్లగా ఉంచాలి. కర్టెన్లు షెటర్లు లేదా చల్లువ పందిలను ఉపయోగించి రాత్రివేళ కిటికీలను తెరవాలి. పగటిపూట బయట ఉండడానికి సాహసం చేయకూడదు, శరీరాన్ని చల్లపరచడానికి ఫ్యాన్ తడి బట్టలు ఉపయోగించాలి.

ప్రజా జ్యోతి రిపోర్టర్..!

వేసవికాలంలో చేయకూడనివి పనులు, అదేవిధంగా చేయాల్సిన పనులు సమయసభవం ఇలాంటి సమయంలో బయటకు వెళ్లాలి ఎలాంటి జాగ్రత్తలు ఉత్తమ సమయం ఎప్పుడు ఉంటుంది..!

డాక్టర్ సురేష్..!

మధ్యాహ్నం ముఖ్యంగా 12 నుండి మూడు గంటల మధ్యలో ఎండ తీవ్రత బాగా ఉండటం వలన బయటకు రాకుండా ఉండాలి. మధ్యాహ్నం బయట ఉన్నప్పుడు శారీరం కష్టంతో కూడిన కార్యకర్తలకు దూరంగా ఉండాలి. చెప్పు లేకుండా బయటకు వెళ్లకూడదు. వేసవి ఎక్కువగా ఉండే సమయంలో వంట చేయడం మానుకోవాలి పంట ప్రదేశాన్ని తగినంతగా గాలి వెళుతూ ఉండేటట్టు చూసుకోవాలి. కిటికీలు తలుపులు తెరిచి ఉంచాలి. ఆల్కహాల్ టీ కాఫీ మరియు కార్బోనేటేటెడ్ శీతల పానీయాలు లేదా పెద్ద మొత్తంలో చక్కెరతో కూడిన పానీయాలను నివారించాలి. ఇవి వాస్తవానికి ఎక్కువగా శరీర ద్రవాన్ని కోల్పోవడానికి లేదా కడుపునొప్పికి దారి తీయవచ్చు...? అధిక మాంసకృతులు కలిగిన ఆహారాన్ని తినవద్దు మరియు నిలువ ఆహారాన్ని తినొద్దు నిలిపి ఉంచిన వాహనంలో పిల్లలను లేదా పెంపుడు జంతువులను వదిలివేయకూడదు వాహనం లోపల ఉష్ణోగ్రత పెరిగే ప్రమాదం ఉంటుంది.

ప్రజా జ్యోతి రిపోర్టర్..!

యజమానులు, కార్మికులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి వారికి యాజమాన్య సంస్థ ఎలాంటి కనీస సౌకర్యాలు కల్పించాలి కొందరు కార్మికులు గర్భిణీలు ఉంటారు వారిపైన ఎలాంటి శ్రద్ధ తీసుకోవాలి..!

డాక్టర్ సురేష్..!

యజమానులు కార్మికులు అవసరాన్ని బట్టి సమయ స్వభావాన్ని బట్టి అందరికీ అందుబాటులో ఉండే విధంగా ప్రతి పనిలో అదనపు కార్మికులను కేటాయించుకొని లేదా పనిపారాన్ని తగ్గించాలి ప్రతి ఒక్కొకసారిగా అలవాటు పడ్డారని నిర్ధారించుకోవాలి. వేడి వాతావరణం కి అలవాటు పడేందుకు వారాలు పడుతుంది. కనుక మొదటి ఐదు రోజులు పనిలో ఒకరోజులో మూడు గంటలకు అంటే ఎక్కువ పని చేయడం మంచిది కాదు. పనిని సమయాన్ని క్రమంగా పెంచాలి. వేడి సంబంధిత అనారోగ్యం మరియు వేడి ఒత్తిడి యొక్క సాంకేతాలు ఉన్న లక్షణాలను అభివృద్ధిచేసే ప్రమాదాన్ని పెంచే కారకాలను గుర్తించి కార్మికులకు శిక్షణ ఇవ్వాలి. శిక్షణ పొందిన ప్రథమ చికిత్స సిబ్బంది అందుబాటులో ఉండాలి. వేడికి సంబంధించిన అనారోగ్యం సంభవించినప్పుడు అత్యవసర ప్రతిస్పందన ప్రణాళిక ఉండాలి. గర్భిణీ కార్మికులు మరియు అనారోగ్యంతో ఉన్న కార్మికులు లేదా మందులు తీసుకునేవారు వేడిలో పనిచేయడం డాక్టర్ సలహా మేరకు సూచనలు పాటించాలి. ఆరుపేట పనిచేస్తున్నట్లయితే లేత రంగు దుస్తులు ధరించడం మంచిది. నేరుగా సూర్యరశ్మి గురి కాకుండా తలను కప్పుకోవాలి. ఉద్యోగులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలి. కార్యాలయాలలో ఉష్ణోగ్రత మరియు సూచన ప్రదర్శనలు ఏర్పాటు చేయాలి. ఇంకా సమాచార కరపత్రాలు పంపిణీ చేయాలి యజమానులు మరియు కార్మికులు శిక్షణలను నిర్వహించాలి తీవ్రమైన వేడి యొక్క ఆరోగ్య భావాలను మరియు అధిక ఉష్ణోగ్రతల సమయంలో తమను తాము రక్షించుకోవడానికి సిఫార్సు చేయాలి.

ప్రజాజ్యోతి రిపోర్టర్..!

శరీరంపై వేడి ప్రభావం వేడి సంబంధిత అనారోగ్యాలు సంభవించినట్లయితే ఏం తక్షణమే ఏం చేయాలి? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి..!

డాక్టర్ సురేష్...!

సాధారణంగా మానవ ఉష్ణోగ్రత 36.4 సెల్సియస్ నుండి 37.2 సెల్సియస్ మధ్య ఉంటుంది. ఆరు బయట లేదా గదిలోపల అధిక ఉష్ణోగ్రతకు గురి కావడం వల్ల ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా వేడి ఒత్తిడి ప్రేరేపిస్తుంది. ఇది వేడి అనారోగ్యాలకు దారితీస్తుంది. వేడి సంబంధిత అనారోగ్యాలు తేలికపాటి నుండి తీవ్రమైన వేడి దుద్దూర్లు చెమట పొక్కులు, చేతులు పాదాలు మరియు చీర మండల వాపు వేడి తిమ్మిరి కండరాలు పట్టేయడం వేడి అలసట ఇలాంటివి వడదెబ్బ సూచనలు గమనిస్తూ ఉండాలి. వేడి ఒత్తిడి గుండె శ్వాస పూస మూత్రపిండాల వ్యాధుల వంటివి దీర్ఘకాలిక వ్యాధులను కూడా ఎక్కువ చేస్తుంది. ఇంకా మైకము లేదా మూర్ఛ వికారము లేదా వాంతులు తలనొప్పి విపరీతమైన దాహం అసాధారణంగా ముదురు పసుపు రంగు మూత్రవిసర్జన తక్కువగా ఉండడం వేగవంతమైన శ్వాస మరియు హృదయ స్పందన లాంటివి ఉంటాయి.

ప్రజా జ్యోతి రిపోర్టర్..!

వేడికి సంబంధించి వేసవిలో వచ్చే వేడిని వలన శరీరంపై ప్రభావం ఏర్పడి కొత్తగా ఏర్పడే వ్యాధులను అరికట్టవచ్చా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి

డాక్టర్ సురేష్...!

మీరు లేదా ఇతరులు అనారోగ్యంగా భావిస్తే మరియు విపరీతమైన వేడి సమయంలో లక్షణాలు కనిపిస్తే వెంటనే చల్లని ప్రదేశానికి వెళ్లి ద్రవపదార్థాలు తాగాలి నీరు ఉత్తమం, వెంటనే వైద్య సహాయం పొందాలి మీ శరీర ఉష్ణోగ్రత కొలవాలి. ఒకవేళ తీవ్ర కండరాలు నొప్పి ఉన్నట్లయితే వెంటనే చల్లని ప్రదేశంలో విశ్రాంతి తీసుకోవాలి మరియు ఎలక్ట్రోలైట్ లను కలిగి ఉన్న ఓవర్ డిహైడ్రేషన్ సొల్యూషన్ లను త్రాగండి వేడి తిమ్మిరి ఒక గంట కంటే ఎక్కువగా ఉంటే వైద్య సంరక్షణ అవసరమయ్యే విధంగా చూడాలి. వెంటనే డాక్టర్ ను సంప్రదించాలి.

ప్రజా జ్యోతి రిపోర్టర్..!

పడదెబ్బ అనేది మెడికల్ ఎమర్జెన్సీ ఆ... ప్రమాద సంకేతాలు గా గమనించినట్లయితే వెంటనే వైద్య సహాయం ఏ విధంగా తీసుకోవాలి..?

డాక్టర్ సురేష్...!

పెద్దలలో..! అయోమయం గద్దర్గోదం ఆందోళన చిరాకు అటాక్స్యా మూర్ఛ లేదా కోమా వేడి ఎరుపు మరియు పొడి చర్మం శరీర ఉష్ణోగ్రత 40 సెల్సియస్ లేదా 104 ఎఫ్, తలనొప్పి ఆందోళన మైకము మరియు మూర్ఛ కండరాల బలహీనత లేదా తిమ్మిరి వికారం మరియు వాంతులు ఉదయ స్పందన పెరగడం శ్వాస పెరగడం లాంటివి లక్షణాలు కనిపిస్తాయి. అదేవిధంగా చిన్న పిల్లలలో..!

ఆకలి లేకపోవడం విపరీతమైన చిరాకు మూత్ర విసర్జన తగ్గడం పొడినోటి శేషం కన్నీరు గుతులు పడిన కళ్ళు, మగత మతిస్థిమితం లేకపోవడం మూర్ఛ ఏదైనా భాగం నుండి రక్తస్రావం లాంటివి సంభవిస్తాయి.

ప్రజా జ్యోతి రిపోర్టర్..!

వైద్య సహాయ కోసం ఎదురుచూస్తున్నప్పుడు ఆ వ్యక్తి వెంటనే ఏం చేయాలి. తక్షణ సౌకర్యం ఏ విధంగా అందించాలి..!

డాక్టర్ సురేష్...!

సహాయం కోసం ఎదురుచూస్తున్న ఆ వ్యక్తిని వెంటనే చల్లని ప్రదేశానికి మార్చాలి మీకు వీలైతే వాటిని చలన ప్రదేశానికి తరలించాలి. చల్లని నీటితో శరీరాన్ని తుడవాలి వ్యక్తికి వీలైతే గాలి తగిన విధంగా జాగ్రత్త వహించాలి. ఎండలు సమీపిస్తున్న దృశ్య అత్యవసర పనులను మాత్రమే చూసుకోవాలి. అనవసరమైన పనులు గాని ప్రయాణాలు గానీ చేయకూడదు. వీలైనంత మటుకు ఇంటివద్ద ఉంటూ వేడిగారికి దూరంగా ఉంటూ ప్రశాంత వాతావరణంలో వేడిగాలి తగలకుండా శరీర ఉష్ణోగ్రత సరిగ్గా ఉండేటట్టు తగు జాగ్రత్తలు తీసుకోవడం వలన ఈ యొక్క వేసవి తీవ్రతను బట్టి ఎండ వేడి నుండి వడదెబ్బ తగలకుండా ప్రతి ఒక్కరు పై జాగ్రత్తలు తీసుకోవడం వలన వడదెబ్బ తగలకుండా ఉండవచ్చు అని తెలిపారు.

## ఐదుగుళ్ల వద్ద వంగిన విద్యుత్ స్తంభాన్ని సరిచేసిన అధికారులు

### హర్షం వ్యక్తం చేసిన గ్రామస్థులు

**సదాశివనగర్, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి):** సదాశివనగర్ మండల్ భూంపల్లి గ్రామంలో ఉన్న ఐదుగుళ్ల వద్ద కిందికి వంగిన విద్యుత్ స్తంభాలతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు ప్రమాదం పొంచి ఉందని శుక్రవారం ప్రజాజ్యోతి దినపత్రికలో ఐదుగుళ్ల వద్ద వంగిన స్తంభంతో స్థానికులు పొంచి ఉన్న ప్రమాదం అనే శీర్షికతో వచ్చిన కథనాన్ని విద్యుత్ అధికారులు తక్షణమే స్పందించారు.శనివారం విద్యుత్ అధికారులు గ్రామాన్నిసందర్శించి వంగిపోయి ఉన్న విద్యుత్ స్థంబాన్ని సరి చేసారు. దింతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేసారు.

ప్రజాజ్యోతి ఎఫెక్ట్

